ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




ఫోన్ ట్యాపింగ్ డిఐజి ద్వారా డిజిపికి లేఖ


: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-07-2025, గురువారం


# సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై నేడు క్లారిటీ!




**తెలంగాణ రాష్ట్రంలో** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత రావొచ్చని రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా బీసీ వర్గాలకు 42 రిజర్వేషన్ల అంశం కేంద్రీకృతంగా ఉండనుంది. గతంలో కొన్ని సార్లు కోర్టు అభ్యంతరాల నేపథ్యంలో ఎన్నికలు నిలిచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఇతర కీలక అంశాలు-రేషన్ కార్డుల పంపిణీ, బనకచర్ల వివాదం కేబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంపై కూడా చర్చ జరగనుంది. కొత్తగా కార్డులు అందాల్సిన కుటుంబాలు, అనర్హుల తొలగింపు వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఉండే అవకాశం ఉంది. అంతేగాక బనకచర్ల ప్రాజెక్ట్ పై కొనసాగుతున్న వివాదానికి సంబంధించి ప్రభుత్వం తుది వైఖరిని రూపొందించే అవకాశం ఉంది. స్థానిక రైతుల అభ్యంతరాలు, నీటి హక్కులపై పరిష్కారం కనుగొనడానికి చర్యలు తీసుకుంటారని సమాచారం. రాజీవ్ యువవికాసం-యువతకు నూతన ప్రోత్సాహం ఈ సమావేశంలో మరో ముఖ్య అంశంగా రాజీవ్ యువవికాసం" పథకాన్ని కార్యరూపం దిద్దే అంశం ప్రస్తావనకు రావచ్చు. యువతకు ఉద్యోగ నైపుణ్యాలు, శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పథకం రూపొందించబడుతోంది. ఇప్పటికే 18 సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగిన నేపథ్యంలో, ఈ సమావేశంలోనూ ప్రజా ప్రయోజనాల దృష్టితో కూడిన నిర్ణయాలు వెలువడతాయని అంచనా వేయవచ్చు. రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా ఈ క్యాబినెట్ మీటింగ్ నిలవనుంది.

# కల్తీ కల్లు తాగి ఆరుగురు మృతి

**హైదరాబాద్** నగరంలోని కూకట్‌పల్లి ప్రాంతంలో కల్తీ కల్లు వల్ల మరణించిన వారి సంఖ్య ఆరుకు చేరుకుంది. ఈ ఘటనతో నగర ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మృతులుగా స్వరూప, తులసీరామ్, బొజ్జయ్య, నారాయణమ్మ, మోనిక, నారాయణలను గుర్తించారు. వీరంతా హెచ్.ఎమ్.టి హిల్స్ సాయిచరణ్ కాలనీకి చెందినవారు. కల్లు తాగిన తర్వాత తీవ్ర అస్వస్థతకు గురై వారు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇది పూర్తిగా కల్తీ కల్లుతో మింగిన విషం వల్లనే జరిగిందని అధికారులు భావిస్తున్నారు. కల్లు చెట్లు లేకున్నా.. కెమికల్స్ తో కల్తీ తయారీ హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో తాటి, ఈత చెట్లు అంతగా లేకపోయినా, నగరంలో 100కు పైగా కల్లు కాంపౌండ్లు నడుస్తున్నాయి. డిమాండ్ కొనసాగుతున్న తరుణంలో సరఫరాను నెరవేర్చేందుకు కొందరు వ్యాపారులు ప్రమాదకర రసాయనాలతో కల్తీ కల్లు తయారు చేస్తున్నారని సమాచారం. దీనిపై సంబంధిత అధికార శాఖలు గంభీరంగా స్పందించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ కల్లు తాగితే నాడీ వ్యవస్థ, కాలేయం, కిడ్నీ వంటి అవయవాలు తీవ్రంగా దెబ్బతిని ప్రాణాలు పోవచ్చు అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధికారుల నిరక్ష్యంపై విమర్శలు - కఠిన చర్యల డిమాండ్ ఈ ఘటనపై స్థానికులు, బాధిత కుటుంబాలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్లుకాంపౌండ్లను ఎవరూ విచారణ చేయకపోవడం, అనుమతులు



చెట్లు లేకున్నా.రసాయనాలతో కల్తీ కల్లు!

లేకుండానే అక్రమంగా కల్లు విక్రయాలు జరగడం అధికారుల నిరక్ష్యాన్లికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కల్తీ కల్లు తయారీకి, విక్రయానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కీలక పోస్టుల భర్తీకి చర్యలు



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రవాణా శాఖలో పలు కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజా బహదూర్ వెంకటరామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ ఔట్ పరేడు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంవిఐల గౌరవ వందనం స్వీకరించి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభకనబరిచిన ప్రదానం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎంవీఐలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక ప్రజా యుత కార్యక్రమాలు తెచ్చిందని దాంతో తెలంగాణ రవాణా శాఖ ప్రత్యేక గుర్తింపు సాధించిం దన్నారు. పోలీస్ అకాడమీలో ప్రత్యేకశిక్షణ తీసుకున్న పిఎంవీఐలు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మీ శక్తి ఉపయోగించాలని యాక్సిడెంట్లో డెత్ రేట్ తగ్గించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనతో పాటు కఠిన ఎన్ఫోర్స్‌మెంట్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘన చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్ మెంట్ చేస్తూ కఠినంగావ్యవహరించాలని సూచించారు. రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ( ఏఐ) తీసుకొచ్చి వెహికిల్ ఫిట్నెస్ చేస్తున్నామన్నారు. మీరంతా >>2

# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ : సీఎం



ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ :** అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ. ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రభుత్వ సేవల వేగవంతమైన ప్రదర్శన టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం అన్నారు. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వచ్చేస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారికి >>2

# విద్యార్థులకు మోడీ కిట్స్



సైకిళ్లు పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పదవతరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్ర మానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదట కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. స్ఫూర్తిని ఒపిన నాయకుడు ప్రధాని మోడీ ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మా లో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లి దండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీ ఇబ్బందులు తెలుసుకునే సైకిళ్లను పంపిణీ చేస్తున్నా కష్టాలు >>2

# పేదలకు రేవంత్ సర్కార్ తీపికబురు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** పేదల కోసం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని




ప్రారంభించబోతోంది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతంలో దరఖాస్తు చేసిన వేలాది మంది పేద కుటుంబాలు ఈ కొత్త కార్డుల కోసం దశాబ్దం పైగా ఎదురుచూశారు. జనవరి 26న దరఖాస్తుల స్వీకరణ మొదలైనప్పటి నుంచి ప్రభుత్వ యంత్రాంగం ఈ కార్యక్రమానికి శ్రమిస్తోంది. ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులు ఈసారి జారీ చేయబోయే రేషన్ కార్డులు పూర్తిగా ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన స్మార్ట్ కార్డులుగా ఉండబోతున్నాయి. ఇవి ఏటీఎం కార్డు సైజులో ఉంటాయి. ప్రతి కార్డు మీద బార్‌కోడ్, క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. రేషన్ డీలర్లు ఈ కార్డులను స్కాన్ చేసి సరుకులు జారీ చేస్తారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఫోటోతోపాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రాలు కూడా కార్డుపై ఉండనున్నాయి. ముఖ్యంగా ఈ కార్డులు ఆధార్‌తో లింక్ చేయబడి ఉండటంతో అక్రమాలకు అవకాశమే ఉండదని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. రాజకీయ లబ్ధి దృష్టిలో పెట్టుకుని వేగంగా అమలు రాష్ట్రంలో వచ్చే మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రేషన్ కార్డుల పంపిణీ పాలకులకు రాజకీయంగా కూడా కీలకమైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల విషయంలో నిరక్ష్యంగా వ్యవహరించిందని ప్రజలలో విమర్శలు వచ్చాయి. అదే కారణంగా ఎన్నికల్లో ఓటమికి కూడా ఇది ఒక ప్రధాన అంశంగా మారిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే దృష్టి సారించి, పథకాన్ని వేగవంతం చేసింది. దీంతో పేదల హృదయాల్లో విశ్వాసం పెంచుకునే ప్రయత్నం జరుగుతోంది.

# మహిళలకు గిఫ్ట్ అందించబోతున్న తెలంగాణ సర్కార్



చేనేత కార్మికులకు ఉపాధి - నాణ్యతకు ప్రాధాన్యం

**తెలంగాణ ప్రభుత్వం** ఈ దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా చీరలు అందించేందుకు సిద్ధమవుతోంది. గతంలో రద్దు చేసిన బతుకమ్మ చీరల స్కీమ్ స్థానంలో కొత్తగా ఈ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించనున్నారు. ప్రతి ఏడాది రెండేసి చీరలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళ్లింది. ఈ స్కీమ్ కోసం ఇప్పటికే రూ. 318 కోట్లు కేటాయించారు. ఇప్పటికే 1.25 కోట్ల చీరల తయారీ పూర్తవగా, మరో 40 లక్షల చీరల తయారీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పథకం అమలుతో రాష్ట్రంలోని అనేక చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తోంది. గతంలో కేవలం సిరిసిల్ల ప్రాంతానికి పరిమితమై ఉన్న చీరల తయారీ ఇప్పుడు కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, హనుమకొండ జిల్లాలకు విస్తరించింది. మొత్తం 11 ప్రాంతాలకు ఆర్డర్లు ఇచ్చారు. దాంతో 10 వేల మందికి ఉపాధి కలిగింది. ఒక్కో కార్మికుడికి నెలకు సుమారు రూ. 25 వేలు వేతనం అందుతోంది. చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజారామయ్యా నిపుణులతో చర్చించి డిజైన్లు రూపొందించి, సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం పొందినట్లు తెలిపారు. చీరల పంపిణీకి సమాయత్తం-దసరా నాటికి అందుబాటులోకి 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలకు 6 మీటర్ల చీరలు, 60 ఏళ్లు పైబడిన వారికి 9.5 మీటర్ల చీరలు ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 48లక్షల >>2

# ఇంటర్ విద్యార్థి బ్యాటరీ సైకిల్ ఆవిష్కరణకు పవన్ ప్రశంసలు



**విజయనగరం జిల్లాలోని** జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూ తన ప్రతిభతో రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాడు. రోజూ కళాశాలకు వెళ్లేందుకు ఎదురవుతున్న ప్రయాణ సమస్యను ఎదుర్కొనేందుకు అతను సొంతంగా తయారు చేసిన బ్యాటరీ నడిచే సైకిల్ ఆవిష్కరణగా నిలిచింది. ఈ సైకిల్‌ను సిద్ధూ తక్కువ ఖర్చుతో తయారుచేసిన తీరు సాంకేతికతపై అతడి అంకితభావాన్ని చూపిస్తుంది. సైకిల్ ప్రత్యేకతలు అతడు సొంతంగా అతి తక్కువ ఖర్చుతో బ్యాటరీతో నడిచే సైకిల్ ను రూపొందించాడు. ఈ సైకిల్‌ను కేవలం మూడు గంటలు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని సిద్ధూ వివరించాడు. పవన్ కల్యాణ్ ఉదారత ఈ వినూత్న ఆవిష్కరణపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందన ప్రజల మనసులను గెలుచుకుంది. విద్యార్థి ప్రతిభను మెచ్చుకుంటూ, అతనికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేవలం ప్రశంసలకే పరిమితమవ కుండా, తన చేతులారా సిద్ధూ తయారు చేసిన సైకిల్‌పై అతడిని కూర్చోబెట్టుకుని స్వయంగా తొక్కి ఉత్సాహపరిచారు. మంగళగిరిలో ప్రత్యేక ఆహ్వానం సిద్ధూ ప్రతిభ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్ కల్యాణ్, అతడిని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించారు. సిద్ధూ ఆలోచనలను, ఆవిష్కరణల వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అతడి ఆలోచనలకు మరింత పదును పెట్టాలని >>2

# టాప్ టాలీవుడ్ హీరో,హీరోయిన్ల లపై ఈడీ కేసు

**టాలీవుడ్‌లో భారీ బెట్టింగ్** యాప్ స్కాం కలకలం రేపుతోంది. తెలుగు సినిమా ఇండస్ట్రీని షేక్ చేసిన పెద్ద స్కాంలో ఒకటైన బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ప్రముఖ తెలుగు నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, యాంకర్లు శ్యామల, శ్రీముఖి, రీతూ చౌదరి తదితరులపై ఈడీ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసుల నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తును ప్రారంభించింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ ప్రముఖులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు ఇప్పుడు మనీలాండరింగ్ చట్టాల కింద విచారణను ఎదుర్కొననున్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. పోలీసులు ఇప్పటికే 19 మంది యాప్ యజమానులపై కేసు నమోదు చేశారు. విచారణకు గురైన యాప్‌లలో జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ23, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్ విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధని బుక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్365, జై365, జెట్ ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్ర365 ఉన్నాయి. ఈ కేసు భారతీయ న్యాయసంహిత సెక్షన్లు 318(4), 112, రెడ్‌విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్ 3, 3(ఎ), 4, అలాగే ఐటీ చట్టం 2000, 2008 సెక్షన్ 66డి కింద నమోదు చేశారు. ఈడీ ఇప్పటికే పలువురు ప్రముఖులకు నోటీసులు పంపించి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేయడానికి సిద్ధమవుతోంది. అప్పులపాలై అనేక మంది



సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో..

ఆత్మహత్యలు విచారణ మరింత ముమ్మరంగా సాగే అవకాశముంది. - గతంలో నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి టీమ్స్ దీనిపై స్పష్టత ఇచ్చారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు వారు ఎప్పుడూ ప్రచారం చేయలేదని, చట్టబద్ధమైన అనుమతులు ఉన్న నైపుణ్యాధారిత గేమింగ్ యాప్‌లకు మాత్రమే ప్రచారం చేశామని స్పష్టం చేశారు. విజయ్ దేవరకొండ తన టీమ్ ద్వారా విడుదల చేసిన ప్రకటనలో "ఏ23" అనే యాప్‌తో చేసిన ప్రచార ఒప్పందం ఇప్పటికే ముగిసిపోయిందని, ప్రస్తుతం ఆ యాప్‌తో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. కూలోడి కొడుకు ఆకలితో పస్తులుండి కోట్లు సంపాదించాడు.. వచ్చే జీతాన్ని పొదుపుగా ఎలా వాడాడో తెలుసా.. ఇదే తరహాలో రానా దగ్గుబాటి టీమ్ కూడా స్పందిస్తూ, రానా ఒప్పందం 2017లోనే పూర్తయ్యిందని వెల్లడించారు. చట్టపరమైన అనుమతులు ఉన్న యాప్‌లకు మాత్రమే తాము ప్రచారం చేశామని, నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు సంబంధం >>2

# బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు



**తమిళనాడులో డీఎంకే** ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొన్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ విమర్శలు గుప్పించారు. తాజాగా ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం పోరాడేందుకు యత్నించగా వారిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కూడా ప్రభుత్వం నిరక్ష్యం చేస్తోంది" అంటూ తన ఎక్స్ (మాజీ ట్విట్టర్) ఖాతాలో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్టాలిన్ హామీలను మరిచారా? -బీజేపీ ప్రశ్న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రజల పోరాటాలకు మద్దతు ఇచ్చారని గుర్తుచేస్తూ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించారా? అని నయినార్ నాగేంద్రన్ ప్రశ్నించారు. ముఖ్యంగా 181వ హామీపై నిలదీశారు. ఉద్యోగులు, కార్మికులు, రైతులు, ఉపాధ్యాయులంతా ప్రాథమిక హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. డీఎంకేకి గుణపాఠం చెబుతారు – బీజేపీ జోస్యం డీఎంకే ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ అంచనా వేసింది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని నయినార్ నాగేంద్రన్ స్పష్టం చేశారు. ప్రజల ఆక్రోశాన్ని నిరక్ష్యం చేస్తే ప్రభుత్వానికి నష్టమే తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే, అది ఎప్పుడు తిరుగుబాటుగా మారుతుందో గుర్తుంచుకోవాలని డీఎంకే ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హైదరాబాద్ పబ్‌లలో మరోసారి డ్రగ్స్ కలకలం



**రెండు తెలుగు రాష్ట్రాల్లో** రోజు రోజుకు డ్రగ్స్ కేసులు పెరుగుతూ ఉండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ఆశ్చర్యం కలిగిస్తున్నది ఏమిటంటే.. డ్రగ్స్ కేసుల్లో ఆరోగ్య రక్షణకు పాఠాలు చెప్పే డాక్టర్లు కూడా చిక్కుకుంటున్నారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలో మల్నాడు రెస్టారెంట్ ఆధారంగా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్టు గుర్తించిన పోలీసులు, రెస్టారెంట్ యజమాని సూర్యను అరెస్టు చేశారు. అతని ద్వారా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రసన్న సహా 23 మంది వ్యాపారవేత్తలు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కేసులో పబ్ యజమానులు కూడా నిందితులుగా చేర్చబడ్డారు. విశాఖలోనూ డ్రగ్స్ ముఠా బహిర్గతం – డాక్టర్ చైతన్య అరెస్టు విశాఖపట్నం లో కూడా డ్రగ్స్ కేసులో ఒక డాక్టర్ అరెస్టు కావడం తీవ్ర సంచలనం రేపుతోంది. కుర్మన్నపాలెం ఏ ప్లస్ హాస్పిటల్ సీఈవోగా పనిచేస్తున్న డాక్టర్ కమ్మెళ్ల కృష్ణ చైతన్య వర్మ డ్రగ్స్ మాఫియాతో సంబంధాలు పెట్టుకొని, రూ.60 వేలు వెచ్చించి కొకెయిన్ కొనుగోలు చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇప్పటికే ఈ కేసులో ముగ్గురు అరెస్టయ్యారు. డాక్టర్‌తో పాటు థామస్, అక్షయ్‌లను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. 25 గ్రాముల కొకైన్, రూ.3.6 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్ లాంటి వ్యక్తి ఇలా వ్యసనానికి బానిసవుతుండటం బాధాకరం. డాక్టర్ నమ్రత డ్రగ్స్ కేసు ఇక హైదరాబాద్‌లో డాక్టర్ నమ్రత చిగురుపాటి కేసు మరొక ఉదాహరణ. రెండేళ్లుగా డ్రగ్స్ తీసుకుంటున్న ఈ డాక్టర్ స్పెయిన్‌లో చదువుకునే సమయంలో వ్యసనానికి బానిసయ్యారు. భారత్‌కు వచ్చిన తర్వాత స్థానిక డీజేల ద్వారా ముంబయికి చెందిన డ్రగ్స్ డాన్ వన్ష్ థక్కర్‌ను పరిచయం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరాకు బాలకృష్ణ అనే వ్యక్తిని ఉపయోగించేవారు. ఈ కేసులో కూడా ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో ఆమె తన స్నేహితుడి ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కేసులు చూస్తే, విద్యావంతులు, వైద్యులు కూడా మాదక ద్రవ్యాల వలలో పడుతూ సమాజానికి అపాయకరంగా మారుతున్న దృశ్యం స్పష్టంగా తెలుస్తోంది. డ్రగ్స్ వ్యసనంపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

# గ్యాస్ కట్టర్లతో ఎటిఎంలో చోరీ

**కుత్బుల్లాపూర్ (హైదరాబాద్):** నగర శివార్లలో దొంగలు పోలీసులకు సవాల్ విసిరి ఎటిఎం సెంటర్లో చోరీకి పాల్ప డి అందులో గల క్యాష్బాక్సుతో పరారైన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేన్ పరిధిలో తీవ్రకలకలం రేపింది. గాజులరామారం రోడ్డులోని మార్కండేయనగర్లో నలురురు దొంగలు గ్యాసిసిలిండర్తో సహ గ్యాస్ కట్టర్ తో హెచ్ఎఫ్సి, ఆక్సిస్బంక్ ఎటిఎం మిషన్లు ఉన్న ఎటిఎం సెంటర్లో చోరీకి పాల్పడ్డారు. కేవలం మూడు గంటల వ్యవధిలో ఎటిఎం సెంటర్ ను గ్యాస్కట్టర్ సహాయంతో ధ్వంసంచేసి అందులో క్యాష్ బాక్సును దోచుకుపోయారు. అందులో ఎంత నగదు ఉందనేది ఇంకాతెలియరాలేదు. హెచ్ఎఫ్సి ఎటిఎం బాలానగర్ డివిజనల్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్కుమార్ తెలిపిన ప్రకారం జీడిమెట్ల పరిధిలోని మార్కండేనగర్లో గల హెచ్ఎఫ్సి ఎటిఎం సెంటర్ మిషన్ లోని నగదుబాక్సును దొంగలు ఎత్తుకెళ్లారు. మంగళవారం రాత్రి రెండుగంటల 45 నిమిషాల నుండి మూడు గంటల 25 నిమిషాల వ్యవధిలో మొత్తం నలుగురు దొంగలు రెండు ద్విచక్రవాహనాలలో వచ్చి ఈ దొంగతనానికి పాల్పడినట్లు డిసిపి సురేశ్ కుమార్ తెలిపారు. బుధవవారం తెల్లవారుజాము 3.37 గంటల సమయంలో రాత్రి ముంబయ్ హెచ్ఎఫ్సి కేంద్రం నుండి పోలీసి విభాగానికి ఎటిఎం దోపిడీపై సమాచారం వచ్చినవెంటనే ఒక సన్ఇన్స్పెక్టర్తో పాటు పోలీసు బృందం సంఘటన స్థలానికి వెళ్లారు. క్షుణ్ణంగా పరిశీలించగా డబ్బులు ఇన్నాల్ చేసే బాక్సును గ్యాస్కట్ట ర్తో కట్చేసి దోపిడీకి పాల్పడినట్లు గుర్తించి బాలానగర్ డిసిపి సురేశ్కుమార్కు తెలిపారు. బాలానగర్ డిసిపి సురేశ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని ఆధారాలు లభించాయని వారు ఎక్కడినుండి వచ్చారు, ఎలా వెళ్లారనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి బాలానగర్ ఎసిపి నరేశడ్డి, జీడిమెట్ల సర్కిన్ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్వ్ సర్కిన్ఇన్స్పెక్టర్ ఎస్. కనకయ్యలు పోలీసు బృందాలతో చేరుకుని నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు .



# వైద్యుల సూచన మేరకు ఆసుపత్రిలో అడ్మిట్ అయిన కేసీఆర్

**తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మళ్లీ ఆసుపత్రిలో చేరారు. ఇటీవలి ఆరోగ్య సమస్యల కారణంగా గురువారం ఆయనను హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోదా ఆసుపత్రి లో అడ్మిట్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం వైద్యులు ఆయనకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. చికిత్స వివరాలు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్, చికిత్స అనంతరం ఈ నెల 5న డిశ్చార్జ్ అయ్యారు. ఆ సమయంలో రక్తంలో షుగర్, సోడియం స్థాయిలను పర్యవేక్షించేందుకు ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు మళ్లీ చేరిక డిశ్చార్జ్ సమయంలో వైద్యులు కేసీఆర్‌కు వారం రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనంతరం తిరిగి హెల్త్ చెకప్ కోసం ఆసుపత్రికి రావాలని సూచించిన నేపథ్యంలో ఆయన మళ్లీ గురువారం ఆసుపత్రికి వెళ్లారు. అధికారిక ప్రకటనపై వేచి చూస్తున్న ప్రజలు తాజా ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు లేదా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు విడుదల చేసే అధికారిక



ప్రకటన కోసం ప్రజలు, పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. కేసీఆర్ గారి ఆసుపత్రిలో చేరడం రాష్ట్రంలో విషాదాన్ని సృష్టించినా, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రజలు ప్రార్థనలు చేస్తున్నారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ప్రజలకు శాంతి ఉండాలని, రాజకీయంగా ఎలాంటి నిరుత్సాహం లేకుండా పద్ధతిగా వ్యవహరించాలని ప్రభుత్వ అధికారి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్కంఠను పెంచిన ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వ అధికారుల నుంచి సమగ్రమైన సమాచారం అందించబడుతోంది. తెలంగాణ ప్రజలు తమ ముఖ్యమంత్రికి త్వరగా కోలుకోవాలని అభ్యర్థిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని అగ్ర నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందిన వారు, ఆయన పరిస్థితి పట్ల రాష్ట్రం సానుభూతి వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య స్థితి నిలకడగానే ఉందని అంటున్నప్పటికీ, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. అలాగే, రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు కాపాడేందుకు, ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ పై యేడాదిన్నరగా సాగుతున్న విచారణ

**హైదరాబాద్:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఏడాదికి పైగా రోజుకో మలుపు తిరుగుతున్న నేపథ్యంలో దీని విధి విధానాలపై మరోసారి చర్చ మొదలయ్యింది. దేశంలో ఫోన్ ట్యాపింగ్ బ్రిటీష్ కాలం నుంచే అమల్లో వుండగా దేశానికి స్వాతంత్రం వచ్చాక కూడా పటిష్ట చట్టాల మధ్య పరిమితంగా అమలు చేయసాగారు. ఉమ్మడి ఎపి వరకు వస్తే 1980 దశకంలో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా సాగుతున్న వేళ అ నంతర కాలంలో ఏర్పాటైన గ్రే హౌండ్స్, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో విభాగాలకు తోడుగా వుండేందుకు ఫోన్ ట్యాపింగ్ యూనిట్ను ఎస్ఐబికి ఆ నుబంధంగా ఏర్పాటు చేశారు. ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ మొదట్లో చిన్నపాటి యూనిట్గా వున్న ఈ విభాగం 1990 దశకంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక మరింత ఆధునీకరించబడి నక్సలిజం ఏరివేతకు, అసాంఘీక కార్యకలాపాలను అణచివేసేందుకు తనవంతు సహాయాన్ని అందించింది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఫోన్ ట్యాపింగ్ యూనిట్ కొన్నేళ్లుగా కొందరు అధికారుల దుందుడుకు చర్యల కారణంగా భ్రష్టు పటి పోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే చట్టపరంగా ఒక పద్ధతి ప్రకారం పనిచేయాల్సిన ఫోన్ ట్యాపింగ్ యూనిట్ చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లు దీనిపై విచారిస్తున్న సిట్ తేల్చింది ఫోన్ ట్యాపింగ్పై సర్కారు ఏర్పాటు చేసిన రివ్యూ కమిటీకి నాంకే వాస్తేగా కొన్ని నంబర్లు ఇచ్చి అంతకు వందింతల నంబర్లను ట్యాపింగ్ చేయడం ద్వారా ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ యూనిట్ అతి పెద్ద చట్ట ఉల్లంఘనకు పాల్పడింది. టెలికాం చట్టాలను ఉల్లంఘించిన నేరానికి ఫోన్ ట్యాపింగ్కు పాల్పడ్డ పోలీసు అధికారులకు మూడేళ్ల నుంచి పదేళ్ల వరకు జైలు శిక్షపడే వీలుందని వారంటున్నారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో కొనసాగుతున్నదే. అయితే దీనిని పటిష్ట చట్టం మధ్య పగడ్బందీగా అమలు చేయాల్సి వుంది. ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా ప్రభుత్వాలు విమర్శలు చవిచూడాల్సి వుంటుంది. ఇజ్రాయిల్ దేశం నుంచి కేంద్రం పెగాసేస్ అనే టెక్నాలజిని వాడుతూ ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తుందని కొన్నేళ్ల క్రితం పార్లమెంట్లో ప్రతిపక్షాలు సాగించిన ఆందోళన దేశ వ్యాప్తంగా సంచలనం రేవడం తెలిసిందే. ఇక రాష్ట్రం లో ఏడాదికి పైగా కొనసాగుతున్న ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్ డిఐజి ద్వారా డిజిపికి లేఖ ఫోన్ ట్యాపింగ్ అమలు గురించి పరిశీలిస్తే మావోయిస్టులతో పాటు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడేవారు, దేశ ద్రోహులపై మాత్రమే అమలు చేయాల్సి వుంది. దీనిపై ఆయా జిల్లాల ఎసిపిలు లేదా ఆస్థాయి అధికారులు ఎవరి ఫోన్లయితే ట్యాపింగ్ చేయాలో నంబర్లను తెలుపుతూ డిఐజి ద్వారా డిజిపికి లేఖ రాయాల్సి వుంది. ఆ తరువాత దీనిని పూర్తిగా పరిశీలించి, ఇదంతా నిజమని నిర్ధారణ అయ్యాక ఈ నంబర్లను హోం శాఖ



ముఖ్య కార్యదర్శికి లేఖ ద్వారా పంపాల్సి వుంటుంది. అనంతరం దీనిపై హోం శాఖ ముఖ్య కార్యదర్శి హోం మంత్రికి సమాచారం ఇచ్చి దీనికి సంబంధించి చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటైన రివ్యూ కమిటీ అనుమతితో బిఎస్ఎన్ఎల్ అయితే టెలికాం శాఖకు ప్రైవేటు కంపెనీలు అయితే వాటి సర్వీస్ ప్రొవైడర్లకు లేఖ రాయాల్సి వుంటుంది. దీని తరువాత ఈ లేఖను పరిశీలించిన టెలికాం లేదా ప్రైవేటు కంపెనీలు ఫోన్ ట్యాపింగ్పై తమ పై అధికారులకు అధికారికంగా సమాచారం ఇచ్చి ట్యాపింగ్ చేయడానికి పరికరాలను సమకూరుస్తాయి. ఇదంతా టెలిగ్రాఫ్ చట్టంలో వున్న నిబంధనలు. వీటిని ఎవరూ ఉల్లంఘించేందుకు వీల్లేదు. ఉమ్మడి ఎపి హయాం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన కొంతకాలం వరకు ఫోన్ ట్యాపింగ్కు సంబంధించి టెలిగ్రాఫ్ చట్టం సక్రమంగానే అమలయ్యిందని అధికారులు చెబుతున్నారు. అయితే 2015 మే నెలలో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని ఎసిబి అధికారులు అరెస్టు చేసిన తరువాత ఫోన్ ట్యాపింగ్ యూనిట్ పనితీరు వివాదాస్పదంగా మారి పూర్తిగా మసకబారే దశకు చేరింది. ఈ క్రమంలోనే గత ఏడాది మార్చి నెలలో వెలుగుచూసిన గోల్మాల్ వ్యవహారాలు అప్పట్లో జరిగిన చీకటి కోణాలను బహిర్గతం చేసింది. అప్పట్లో ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ యూనిట్ సవ్యంగా పనిచేయలేదని దీనిపై విచారణ చేస్తున్న సిట్ అధికారుల విచారణలో తేటతెల్లమయ్యింది. టెలికాం సహా ప్రైవేటు సెల్ఫోన్ల కంపెనీలకు ఫోన్ ట్యాపింగ్కు సంబంధించి సర్కారు నుంచి నాంకే వాస్తేగా కొన్ని లేఖలు పంపినట్లు సిట్ తేల్చింది. అప్పట్లో డిజిపిలుగా, హోం శాఖ ముఖ్య కార్యదర్శులుగా, హోం మంత్రులుగా పనిచేసిన వారికి కూడా ఫోన్ ట్యాపింగ్కు సంబంధించి పూర్తి సమాచారం అందలేదని సిట్ విచారణలో తేలిందని సమాచారం. ఎస్ఐ బిలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా ఆ విభాగం నాటి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగిందని సిట్ చెబుతుండగా నాటి డిజిపిలు, నిఘా విభాగం బాస్ల ఆదేశాలనే తాను పాటించానని ప్రభాకర్ రావు వాంగ్మూలం ఇచ్చారు. అయితే ప్రభాకర్ రావు వాంగ్మూలం అనంతరం సిట్ అధికారులు అప్ప ట్లో చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు, నిఘా విభాగం బాస్లుగా పనిచేసిన వారి నుంచి వాంగ్మూలం తీసుకున్నా ఇందులో కొందరివే వెలుగు చూడగా మిగతా వారివి గోప్యంగా వుంచారు. చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు, నిఘా విభాగం బాస్ల వాంగ్మూలంలో తమపై అప్పట్లో ఒత్తిడి వుండడం వల్లే ఫోన్ ట్యాపింగ్కు అనుమతించామని వుందని తెలిసింది. దీనిపై స్పష్టత లేదు. సిట్ అధికారులు కూడా దీని గురించి ఏమీ మాట్లాడడం లేదు. ఫోన్ ట్యాపింగ్పై ప్రస్తుతం బాధితుల విచారణ కొనసాగుతోంది. మరో వారం పది రోజుల పాటు. ఇది కొనసాగే వీలుంది. దీని తరువాత ఈ కేసులో మరికొందరు నిందితులను చేర్చి వారిని విచారించే వీలుం ది. ఈ నిందితులు రాజకీయ నాయకులేనని తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ అంటే ఏమిటి? ఫోన్ ట్యాపింగ్ అంటే ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించి ఒకరి ఫోన్ సంభాషణలను రహస్యంగా వినడం. చాలా సందర్భాలలో ఫోన్ ట్యాపింగ్ చట్టవిరుద్ధం.

# కీలక పోస్టుల భర్తీకి చర్యలు

>>2 రవాణా శాఖలోకి రావడంతో ఈ డిపార్ట్ మెంట్ మరింత పటిష్టమైందన్నారు. దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడితే క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం కేంద్రం తీసుకొచ్చిందని, రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకో వాలని ఇప్ప టికే విధుల్లో ఉన్న 300కి పైగా సిబ్బందికి 2నెలలచొప్పున శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారుల ను ఆదేశించారు. హైదరాబాద్లో ఈవీ, సిఎన్జీ ఎల్పిజ్ వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దేశంలో రవాణాశాఖలో నియామకం అవుతున్నవారందరికీ మీరు రోల్ మోడల్ గా ఉండాలని, జిల్లా అధికారులతో సమన్వ యం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకుని మీ తల్లితండ్రులతో పాటు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# విద్యార్థులకు మోడీ కిట్స్

>>2 తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పని చేస్తూ మీఅందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారన్నారు.. క్రమ శిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు.. మహాత్మా గాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728!! కోట్లు మాత్రమే కేటాయిస్తే. ఈ ఒక్క ఏడాదే (2025 26) 1 లక్షా 28వేల 650 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగిందన్నారు. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8!!లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే.. ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుందన్నారు. అయితే పాఠశా లలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే 0చే అంశాలను అమలు చేయా ల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది. మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తామని అన్నారు .

# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ : సీఎం

>>2 అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంటుంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది." అని చంద్రబాబు చెప్పారు. వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉంది. ఆరోగ్యరంగంలో టెక్నాలజీ వినియోగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి అన్నారు. రాన్రాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతిఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా అనేది ముందుగానే గుర్తించాలన్నారు. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగా వంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్ధతులు మార్చుకుంటే చాలా రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయేఆరోగ్యపరమైన ఇబ్బందులుఉన్నాయో తెలుసుకుని. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్‌లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలని చంద్రబాబు అన్నారు.

# టాప్ టాలీవుడ్ హీరో,హీరోయిన్లు లపై ఈడీ కేసు

>>2 లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు సినీ నటులు, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు హైదరాబాద్ పోలీసులు విచారించిన సంగతి తెలిసిందే. ఈ యాప్‌ల కారణంగా అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఇదే విషయాన్ని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు .బెట్టింగ్ స్కామ్ అంటే ఏమిటి? బెట్టింగ్ లేదా స్పోర్ట్స్ ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్ అంటే ఒక స్కామర్ బాధితుడిని ఖిఫెయిల్‌సేఫ్ఖి బెట్టింగ్ సిస్టమ్ లేదా సాఫ్ట్‌వేర్‌లో పెట్టుబడి పెట్టమని ఒప్పిస్తాడు. ఒక స్కామర్ క్రీడా కార్యక్రమాలపై వ్యవస్థ లాభానికి హామీ ఇస్తుందని మీకు చెబుతాడు. బెట్టింగ్ వల్ల కలిగే ప్రమాదం ఏమిటి? జూదం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. వీటిలో ఆర్థిక ఒత్తిడి, సంబంధాల విచ్ఛిన్నం, కుటుంబ హింస, మానసిక అనారోగ్యం మరియు ఆత్మహత్య ఉన్నాయి. జూదం హాని యొక్క వారసత్వం ఒకరి జీవితాంతం కొనసాగుతుంది మరియు తరతరాలుగా వ్యాపిస్తుంది.

# ఇంటర్ విద్యార్థి బ్యాటరీ సైకిల్ ఆవిష్కరణకు పవన్ ప్రశంసలు

>>2 ప్రోత్సాహకంగా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. దీంతో పాటు సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్‌ను కూడా చూసి ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. యువ ఆవిష్కర్తను పవన్ ప్రోత్సహించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తల్లిదండ్రులు, గ్రామస్థుల హర్షం ఈ గౌరవానికి సిద్ధూ తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన బాలుడు ఇలా రాష్ట్ర నాయకుడి ప్రశంసలు అందుకోవడం అరుదైన విషయం.

# మహిళలకు గిఫ్ట్ అందించబోతున్న తెలంగాణ సర్కార్

>>2 మహిళలు, పట్టణాల్లో 17 లక్షల మంది లబ్దిదారులున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని చీరలు సిద్ధమవుతాయని అధికారులు తెలిపారు. నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. 131 పరస్పర సహాయ సంఘాలు, 56 చిన్న పరిశ్రమల యూనిట్లు ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నాయంటే, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.

# హైకోర్టును ఆశ్రయించిన శిల్పా చక్రవర్తి..

**ప్రముఖ టీవీ యాంకర్,** నటి అయిన శిల్పా చక్రవర్తి తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆమెకు చెందిన వ్యవసాయ భూమిపై ఎస్ఐ, అనవసర జోక్యం చేసుకుంటున్నాడని ఆరోపిస్తూ, తనకు న్యాయం చేయాలంటూ ఆమె తన భర్త జడ కల్యాణ్ యాకయ్యతో కలిసి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు సదరు ఎస్ఐ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడాన్ని కోర్టు ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది. సదరు ఎస్ఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలు, టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి , ఆమె భర్త, నల్గొండ జిల్లా కుర్మేడ్ గ్రామంలో ఎనిమిది సంవత్సరాల క్రితం అనగా 2017లో కొనుగోలు చేసిన 32 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత దీనిపై వివాదం తలెత్తింది. ఈక్రమంలో తాజాగా శిల్పా చక్రవర్తి ఈల్యాండ్ వివాదంలో పోలీసుల జోక్యాన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వివాదంలో దీనిపై జస్టిస్ టి. వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా జస్టిస్ టి.వి. వినోద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జస్టిస్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం సరికాదని సూచించారు. ఈ వివాదంలో ఎస్ఐ వ్యవహరించిన సెటిల్‌మెంట్ తీరును తప్పు పడుతూ, నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తితో పాటుగా, హోం డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీలతో పాటుగా, వివాదం నెలకొన్న నల్గొండ జిల్లా ఎస్పీ, దేవరకొండ డీఎస్పీకి సైతం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో సమాధానమివ్వాలని కోర్టు ఆ నోటీసులలో స్పష్టం చేసింది. టీజీ హైకోర్టును ఆశ్రయించిన శిల్పా చక్రవర్తి..కారణమిదే? టీజీ హైకోర్టును ఆశ్రయించిన శిల్పా చక్రవర్తి..కారణమిదే?తమ పిటిషన్‌లో శిల్పా చక్రవర్తి తన పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, 2017లో మహ్మద్ అబ్దుల్ అజీజ్ అనే వ్యక్తికి చెందిన 32 ఎకరాల వ్యవసాయ భూమిని శిల్పా చక్రవర్తి దంపతులు కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కుర్మేడ్ గ్రామం లో ఈ భూమి ఉంది. అయితే తాజాగా తమకు భూమిని అమ్మిన అజీజ్తో పాటుగా, చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి కూడా తమను వేధిస్తున్నారని శిల్పా చక్రవర్తి తమ పిటిషన్‌లో వెల్లడించారు. పైగా ఈ ల్యాండ్ వివాదంలో, ఎనిమిదేళ్ల క్రితమే అనగా 2017లోనే తాము సివిల్ కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్స్‌తో పాటుగా, పోలీసు రక్షణ ఉత్తర్వులను కూడా పొందామని శిల్పా చక్రవర్తి తెలిపారు. కౌంటర్లు దాఖలు తమకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్స్ పొందినప్పటిక కూడా ఎస్ఐ రామ్మూర్తి ఈ ల్యాండ్ విషయంలో జోక్యం చేసుకుని తమను వేధిస్తున్నాడని ఆమె కోర్టుకు తెలిపారు. పోలీస్ స్టేషన్‌లోనే ఈ వివాదాన్ని సెటిల్ చేసుకోవాలంటూ సదరు ఎస్ఐ తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆమె పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. ఈ పిటిషన్‌ని విచారించిన హైకోర్టు, ఇరువురి వాదనలను విన్న తర్వాత.. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. అలాగే తదుపరి విచారణను వచ్చేనెల అనగా ఆగస్టు 5కు వాయిదా వేశారు.

# ట్రంప్ నిర్ణయాలతో ఇక ఉద్యోగాలు చేయలేమంటున్న నాసా ఉద్యోగులు




**అమెరికా, జూలై 10** ట్రంప్ అధికారంలోకి వచ్చాక మొత్తం అన్ని చోట్లా కాస్ట్ కటింగ్ చేశారు. ఫెడరల్ ఉద్యోగులను పీకేశారు. మిగిలిన వారి జీతాల్లో కోత పెట్టారు. అదేవిధంగా నాసాకు కూడా నిధులను తగ్గించేశారు. దీంతో నాసా సంక్షోభంలో కూరుకు పోయింది. దీంతో అక్కడి సీనియర్ ఉద్యోగులు షాకింగ్ నిర్ణయం తీసుకుంటున్నారు. దాదాపు 2,145 మందికి పైగా సీనియర్ ఉద్యోగులు సంస్థను వదిలి వెళ్ళేందుకు సిద్ధమయ్యారు. 2026 ఆర్థిక సంవత్సరానికి నాసా నిధులను దాదాపు పావు వంతు తగ్గించాలని ప్రతిపాదించడం దీనికి కారణమని చెబుతున్నారు. అయితే సీనియర్ ఉద్యోగుల నిర్ణయం నాసా భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం చూపనుందని అంటున్నారు. ప్రాజెక్టులన్నీ ఆగిపోతాయి.. ప్రస్తుతం నాసాలో జీఎస్13 నుంచి జీఎస్15 స్థాయిలో ఉన్న సీనియర్ సిబ్బంది ఉద్యోగాల నుంచి పదవీ విరమణ తీసుకోవడానికి సిద్ధం అవుతున్నారు. వీరిలో చాలా మంది అంతరిక్ష విజ్ఞానం, మానవ అంతరిక్ష యాత్రలు వంటి మిషన్ క్లిటికల్ విభాగాల్లో పని చేస్తున్నారు. ట్రంప్ బడ్జెట్ కోతల కారణంగా నాసా చాలా ప్రాజెక్టులను తగ్గించనుంది. దీని వలన నాసా పరిశోధనా సామర్థ్యాలు దెబ్బ తింటాయని నిపుణులు అంటున్నారు. ఇది ఆర్టెమిస్, అంగారక గ్రహం మిషన్ వంటి భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలపై ప్రభావం చూపిస్తుందని చెబుతున్నారు. నాయకత్వ లేమి, బడ్జెట్ అస్థిరత నాసా దీర్ఘకాలిక లక్ష్యాలను, ముఖ్యంగా మానవులను తిరిగి చంద్రునిపైకి పంపడం, అంగారక గ్రహంపైకి యాత్రలు వంటి వాటిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. నాసా వికీపీడియా స్థాపకుడు ఎవరు? జూలై 29, 1958న, ఐసెన్‌హోవర్ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ చట్టంపై సంతకం చేసి, నాసాను స్థాపించారు. నాసా ఎందుకు ముఖ్యమైనది? నాసా యొక్క ప్రత్యేకమైన లక్ష్యం పెద్ద మరియు చిన్న మార్గాల్లో ప్రయోజనాలను అందిస్తుంది. అంతరిక్ష పరిశోధన కోసం ఖర్చు చేసే డాలర్లు ఉద్యోగాలను సృష్టిస్తాయి, వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థిక వ్యవస్థను పెంచుతాయి. భారత నాసా పితామహుడు ఎవరు? డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయ్. విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ భారతదేశపు గొప్ప శాస్త్రవేత్తలలో ఒకరు. ఆయనను భారత అంతరిక్ష కార్యక్రమానికి పితామహుడిగా విస్తృతంగా భావిస్తారు.

# 17 సార్లు విదేశీ పార్లమెంట్లలో ప్రసంగంతో మోదీ ఘనత

**నమీబియా పార్లమెంట్‌లో, జూలై 10** ప్రధాని నరేంద్ర మోదీ నమీబియా పార్లమెంట్ లో చేసిన ప్రసంగం ఓ చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కృతం చేసింది. నమీబియా పార్లమెంట్ లో మోదీ చేసిన ప్రసంగం గత 11 ఏళ్లలో ప్రధాని హోదాలో 17వది కావడం విశేషం. ఇది స్వతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రధాన మంత్రులు చేసిన ప్రసంగాలతో సమానం కావడం గమనార్హం. ఈ నెల మొదటి వారం పార్లమెంట్ లో ఇచ్చిన తాజా ప్రసంగాలతో మోదీ ఈ ఘనతను సాధించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు విదేశీ పార్లమెంట్ లలో అత్యధికంగా ఏడుసార్లు ప్రసంగించారు. ఆయన తర్వాత ఇందిరా గాంధీ నాలుగుసార్లు విదేశీ పార్లమెంట్లను ఉద్దేశించి ప్రసంగించారు. అదే సమయంలో నెహ్రూ మూడుసార్లు, రాజీవ్ గాంధీ రెండుసార్లు, పీవీ నరసింహారావు ఒకసారి ప్రసంగించారు. విదేశీ పార్లమెంట్‌లో.. 2014లో ప్రధాని ఆస్ట్రేలియా, ఫిజి, భూటాన్, నేపాల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. 2015లో బ్రిటన్, శ్రీలంక, మంగోలియా, అఫ్గానిస్థాన్, మారిషస్ పార్లమెంట్‌లో మట్లాడారు. అమెరికా హౌస్‌లో మోదీ రెండుసార్లు మాట్లాడారు. మొదటిసారి 2016లో, రెండోసారి 2023లో ప్రసంగించారు. 2018లో ఉగాండాలో 2019లో మాల్దీవులు, 2024లో గయానా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. గ్లోబల్ స్థాయిలో గౌరవం మోదీ 17సార్లు విదేశీ పార్లమెంట్లలో ప్రసంగించిన విషయాన్ని బీజేపీ ఎక్స్ వేదికగా వెల్లడించింది. తక్కువ కాలంలోనే విదేశీ పార్లమెంట్లలో 17 ప్రసంగాలు చేశారు. గత ప్రధానులందరూ కలిసి చేసిన ప్రసంగాన్ని మోదీ సమం చేశారు. ఆయన నాయకత్వానికి గ్లోబల్ స్థాయిలో గౌరవం దక్కుతోంద్ది అని బీజేపీ ట్వీట్ చేసింది. బుధవారం భారత్‌కు పయనమయ్యారు భారత్‌ఆఫ్రికా సంబంధాలపై నమీబియా పార్లమెంట్



లో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము ఆఫ్రికాతో సహకారాన్ని కోరుకుంటున్నామన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ లక్ష్యమని మోదీ చెప్పారు. తమ భాగస్వామ్యం విలువ ఇప్పటికే 12 బిలియన్ డాలర్లు దాటిందన్నారు. జీ20లో తన అధ్యక్షత కాలంలో ఆఫ్రికా యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అలాగే, కరోనా సమయంలో వ్యాక్సిన్లు, ఔషధాలు అందించినందున ఆఫ్రికా దేశాలు భారతావనికి కృతజ్ఞతగా చూపిస్తున్నాయని చెప్పారు.

# ఇక మారుమూల ప్రాంతాల్లోనూ హైస్పీడ్ ఇంటర్నెట్

## బిలియనీర్ ఎలాన్ మస్క్

**జూలై 10** ఆధ్వర్యంలోని స్టార్లింక్ శాటిలైట్ కమ్యూనికేషన్ సర్వీసులకు భారత్‌లో ప్రవేశం లభించింది. భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ ఈ సేవలకు అనుమతి ఇచ్చింది. తద్వారా, స్టార్లింక్ జెన్1 పేరుతో ప్రారంభం కాబోయే ఈ ప్రాజెక్ట్‌లో, ఎర్త్ ఆర్బిట్‌లోని శాటిలైట్‌ల ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించనున్నారు. ఐదేళ్ల పాటు హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందించిన అనుమతుల ప్రకారం, స్టార్లింక్ సంస్థ వచ్చే ఐదేళ్ల పాటు తమ శాటిలైట్‌ల ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్‌ను భారతదేశంలోని వినియోగదారులకు అందించవచ్చు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో, ప్రస్తుతం ఇంటర్నెట్ సేవలు అందక ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో ఈ సేవలు గణనీయమైన మార్పు తీసుకురానున్నాయి. ఈ సేవల ద్వారా విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇంటర్నెట్ విప్లవానికి ముహూర్తం స్టార్లింక్ ప్రాజెక్ట్ ద్వారా భారతదేశంలోని పట్టణాలు మాత్రమే కాక, అంతరించిపోయిన గ్రామాలకు కూడా హైస్పీడ్ ఇంటర్నెట్ అందనుంది. ఈ అవకాశం మౌలిక వసతులు లేని ప్రాంతాలకు నూతన ఆర్థిక, సాంకేతిక ప్రగతికి దారి తీయనుంది. స్టార్లింక్ సేవలు అందుబాటులోకి రాగానే విద్యార్థులు, రైతులు, చిన్న వ్యాపారాలు వంటి మెరుగైన డిజిటల్ కనెక్టివిటీ లభించే అవకాశముంది. దీంతో డిజిటల్ ఇండియా లక్ష్య సాధనకు ఇది పెద్ద పుష్కలంగా మారనుంది.




# సార్ మేడమ్ టైటిల్ టీజర్ రిలీజ్

**జూలై 10** ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి మరియు నేషనల్ అవార్డు గ్రహీత నిత్యా మీనన్




ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రతలైవన్ తలైవి. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహి స్తుండగా, టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజ న్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే తమిళంలో విడుదలైన టీజర్ ప్రేక్షకు లను విశేషంగా ఆకట్టుకుంది. విజయ్ సేతు పతి, నిత్యా మీనన్ మధ్య కెమిస్ట్రీని, ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథను టీజర్‌లో అద్భుతంగా చూ పించారు మేకర్స్. ఈ సినిమా విడుదల కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలుగు లో సార్‌మేడమ్‌గా విడుదల తలైవన్ తలైవి సిని మాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా సార్‌మేడమ్ టైటిల్ టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.

# చిన్న గొడవకే భార్యను హతమార్చిన భర్త..

**బెంగళూరు, జూలై 10** భార్యాభర్తల మధ్య చిన్న విభేదాలు ప్రతి గృహంలో చోటుచేసుకోవచ్చు. అయితే కొన్ని సంద ర్భాల్లో ఈ చిన్న గొడవలు ప్రాణాల మీదకు వ స్తున్నాయి. తాజా ఉదాహరణ బెంగళూరు నగరంలో చోటు చేసుకుంది. ఒక సాధారణ గొడవ, సంయమనా భావం లేకపోవడం, తీవ్ర కోపం – ఇవన్నీ కలిసి పద్మజ అనే మహిళ ప్రాణాలు కో ల్పోయేలా చేశాయి. ఆమె భర్త హరీష్ కుమార్, భౌతికంగా దాడి చేసి ఆమెను హతమార్చిన దా రుణ ఘటన సమాజాన్ని షాక్‌కు గురిచేస్తోంది. ఘోర సంఘటన విశ్లేషణ : బెంగళూరులోని బొమ్మనహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన, కర్ణాటకలోని శ్రీనివాస్‌పూర్‌కు చెందిన హరీష్ కుమార్, పద్మజలు భార్యాభర్తలు. ఇద్దరూ ఉన్నత చదువులు చదివారు. వీరిద్దరు ఇంజనీరింగ్ పూర్తి చేసి, బెంగళూర్‌లో ఉద్యోగం చేస్తున్నారు. మూడేళ్లుగా బెంగళూరులో నివాసం ఉంటూ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. వాస్తవిక దృశ్యం: పోలీసుల కథనం ప్రకారం, చిన్నచిన్న విషయాలకే ఈ జంట తరుచూ గొడవపడేవారని, మంగళ వారం రాత్రి కూడా ఇది మరింత తీవ్రంగా మారినట్లు పోలీసులు చెప్పారు. భార్యాభర్తల మధ్య వాగ్వాదం కారణంగా కోపాన్ని అదుపు చేసుకోలేకపోయిన హరీష్‌కుమార్ తన భార్య పద్మజను కడతేర్చాడు. కోపంతో భార్యను నేలపై పడేసి, గొంతుపై కాలితో తొక్కి..తొక్కి.. ఆమె ప్రాణం పోయేంత వరకు తొక్కి చంపాడు. ఆమెను హత్య చేయడానికి ముందు హరీష్ కుమార్, పద్మజల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఆవేశంతో హరీష్ పద్మజను కొట్టి, ఆమెను నేలపై పడేశాడు. ఆ తర్వాత ఆమె మెడపై కాలితో తొక్కి చంపేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన బొమ్మనహళ్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



# నేటి నుండి మూడో టెస్టు ప్రారంభం

**క్రికెట్‌లో, జూలై 10** ఇండియా – ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ క్రికెట్ అభిమానులను ఉత్కంఠకు గురిచేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన రెండు టెస్టుల్లో ఇరు జట్లు తలో మ్యాచ్ గెలిచిన నేపథ్యంలో సిరీస్ 1–1తో సమంగా ఉంది. ఇప్పుడు లార్డ్స్ మైదానం లో మూడవ టెస్ట్ ప్రారంభంకానుండటంతో క్రికెట్ ప్రపంచం ఉత్సాహంతో ఎదురు చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టులో కీలక మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. తమిళనాడు ఆటగాడు వాషింగ్టన్ సుందర్‌కు భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవచ్చనే సమాచారం బ్యాటింగ్‌లో సుందర్ ప్రదర్శన సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, బౌలింగ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. వాషింగ్టన్ సుందర్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఉపయోగించలేదు. భారత జట్టులో ఐదో బౌలర్‌గా మాత్రమే ఉపయోగిం చబడ్డాడు. వాషింగ్టన్ సుందర్ కొన్ని ఓవర్లు వేస్తే చాలు అనే ప్రణాళికతోనే భారత జట్టు ఉంది. అలా ఉన్నప్పటికీ వాషింగ్టన్ సుందర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. వాషింగ్టన్ సుందర్ 14 ఓవర్లలో 73 పరుగులు ఇచ్చాడు. ఒక ఓవర్‌కు సగటున 5.2 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపో



యాడు. రెండో ఇన్నింగ్స్ లో ఇతర బౌలర్లు తక్కువ పరుగులు ఇచ్చి ఎక్కువ వికెట్లు తీసినప్పటికీ వాషింగ్టన్ సుందర్ 6 ఓవర్లలో 28 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో సుందర్ 2 మెయిడెన్ ఓవర్లు వేయడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే మిగిలిన 4 ఓవర్లలోనే 28 పరుగులు ఇచ్చాడు. బౌలింగ్‌కు ఎక్కువ ఇంగ్లాండ్ ఆటగాళ్లు వాషింగ్టన్ సుందర్ ఓవర్‌ను లక్ష్యంగా చేసుకుని పరుగులు రాబడుతున్నారని దీని ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు. కాబట్టి బౌలింగ్‌లో వాషింగ్టన్ సుందర్ ప్రదర్శన వెనుకబడి ఉంది.

బయటపడింది. ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో వాషింగ్టన్ సుందర్ భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ సిరీస్‌లోని మొదటి టెస్ట్ మ్యాచ్ లో అతనికి అవకాశం లభించనప్పటికీ, రెండో మ్యాచ్ లో భారత జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. సుందర్ బ్యాటింగ్, బౌలింగ్‌లో భారత జట్టుకు సహకరిస్తాడని ఆశించారు.రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ లో 42 పరుగులు చేసి వాషింగ్టన్ సుందర్ ఆశలు రేపాడు. ప్రధాన స్పిన్నర్ రెండో ఇన్నింగ్స్‌లో 12 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

# యూఎస్ వెళ్లాలనుకునే వారికి ట్రంప్ బిగ్ షాక్

**అమెరికా, జూలై 10** ఉద్యోగ, విద్యార్థి , పర్యాటక/వ్యాపార ఎక్స్చేంజ్ (జే)..ఏదైనా వీసా అయినా సరే..అమెరికా వెళ్ళాలనుకుంటే ఇక మీదట ఎక్కువ ఫీజులు చెల్లించాల్సిందే. వచ్చే ఏడాది నుంచి ఇంటెగ్రిటీ ఫీజు కింద అదనంగా 250 డాలర్లు చెల్లించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసాలపై అమెరికాకు వచ్చేవారు అక్రమంగా ఉండిపోకుండా, వీసా కాలానికి మించి ఉండకుండా చూసేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. రీసెంట్ గా అమలు చేసిన వన్ బిగ్ బ్యూటిఫుల్ చట్టం కింద ఈ వీసా ఫీజులు కూడా అమలు కానున్నాయి. అంతే కాదు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఈ ఫీజుల్లో మార్పులు చోటు కూడా చేసుకుంటాయి. తడిసి మోపెడవనున్న వీసా ఛార్జీలు.. వీసా జారీ చేసే టప్పుడే ఈ అధిక రుసుమును అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ రుసుమును సర్‌చార్జ్ రూపంలో వసూలు చేస్తుంది. దీంతోపాటు.. ఐ94 సర్‌చార్జ్ 24 డాలర్లు, ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఫర్ ట్రావెల్ ఆథరైజేషన్ ఈఎస్‌టీఏ 13 డాలర్లు, ఎలక్ట్రానిక్ వీసా అప్‌డేట్ సిస్టమ్ ఈవీయూఎస్30 డాలర్లు కింద అదనపు రుసుములను వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో




పొందుపరిచారు. ఇవన్నీ కలిపి ప్రస్తుతం వీసా ఫీజులు భారంగా మారనున్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు పర్యాటక/వ్యాపార వీసాపై వెళ్లాలంటే వీసా చార్జీలుగా 185 డాలర్లు వసూలు చేస్తున్నారు. అంటే దాదాపుగా రూ.15,855. బిగ్ బ్యూటిఫుల్ యాక్ట్‌లో ప్రతిపాదించిన ఇతర చార్జీలను, ఇంటెగ్రిటీ రుసుమును కూడా కలుపుకొంటే ఇప్పుడు అది ఏకంగా 472 డాలర్లకు అంటే రూ.40,456 గా అవనుంది .

# మరో 7 దేశాలకు టారిఫ్స్ ప్రకటించిన ట్రంప్

**అమెరికా, జూలై 10** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వాణిజ్య విధానాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే 14 దేశాలకు పెరిగిన టారిఫ్‌లు విధించిన ఆయన, తాజాగా మరో 7 దేశాలకు అధిక సుంకాలు ప్రకటించారు. ఈసారి టార్గెట్ అయిన దేశాలు ఇరాన్, అల్జీరియా, లిబియా, శ్రీలంక, బ్రూనై, మా ల్డోవా, ఫిలిప్పీన్స్. ఈ దేశాలు అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై తగి న మోతాదులో సుంకాలు విధించబోతున్నట్టు ట్రంప్ వెల్లడించారు. పెరిగిన సుంకాలు – దేశాలవారీగా శాతం వివరాలు ఈ తాజా చర్యల ప్రకారం, ఇరా న్, అల్జీరియా, లిబియా, శ్రీలంక దేశాలపై 30 టారిఫ్‌లు విధించబోతు న్నారు. అదే సమయంలో బ్రూనై, మాల్డోవా, ఫిలిప్పీన్స్ దేశాలపై 25 సుంకాలు పెట్టనున్నారు. ఈ టారిఫ్‌లు వచ్చే ఆగస్టు 1వ తేదీ నుంచి అమ ల్లోకి రానున్నాయి. అప్పటి వరకు ఆయా దేశాలకు ఒప్పందాలపై చర్చించి, పరిష్కార మార్గాలు కనుగొనడానికి చాన్స్ ఇచ్చారు. లేకపోతే, పెరిగిన టారి ఫ్‌లు తప్పవని స్పష్టం చేశారు. అమెరికా ప్రయోజనాలే లక్ష్యం – ట్రంప్ వాదన ట్రంప్ వాదన ప్రకారం, ఇతర దేశాల ధ్వంసాత్మక వాణిజ్య విధా నాల వల్ల అమెరికా పరిశ్రమలు నష్టపోతున్నాయని, వాటిని కాపాడటమే ఈ నిర్ణయాల వెనుక ఉద్దేశమన్నారు. చైనా నుంచి మొదలై ఇప్పుడు చిన్న దేశాలకూ వర్తించేలా చేసిన ఈ విధానం, అంతర్జాతీయంగా వివాదాస్పదం గా మారుతోంది. అయితే తన ప్రమేయంతో అమెరికా వాణిజ్యం బలోపేతం అవుతుందని ట్రంప్ నమ్మకంగా చెబుతున్నారు. తిరిగి అధ్యక్ష పదవిని చేప ట్టాలని భావిస్తున్న ట్రంప్, తాను తీసుకొచ్చిన టారిఫ్ విధానాన్ని ప్రధాన మేనిఫెస్టోగా మలుస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



# ముల్డర్ నిర్ణయంపై గేల్ అసంతృప్తి

**క్రికెట్‌లో, జూలై 10** జట్టు కోసం ఆడతామా? లేక చరిత్ర సృష్టించాలా? ఈ రెండు ప్రశ్నల మధ్య కొన్ని సార్లు క్రీడాకారులు నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. అలాంటి నిర్ణయం ఒకటి ఇప్పుడు క్రికె ట్ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. జింబా బ్వేతో బులవాయోలో జరిగిన రెండో టెస్టులో ద క్షిణాఫ్రికా కెప్టెన్ వియాన్ ముల్డర్ 367 పరు గుల వద్దే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశారు. ఇంకా కేవ లం 34 పరుగుల దూరంలోనే బ్రియాన్ లారా (400) పేరిట ఉన్న అత్యధిక వ్యక్తిగత టెస్ట్ స్కో రు రికార్డు ఉంది. అయినా ఇన్నింగ్స్‌ను ఆపేయ డం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. క్రిస్ గేల్ తీవ్రంగా విమర్శించాడు ఈ విషయంపై వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ ఘాటుగా స్పందించారు. ఆ రికార్డును అందుకోవాలన్న అ వకాశం ముల్డర్‌కు లభించింది. కానీ అది వదు లుకున్న తీరు జీర్ణించుకోలేకపోతున్నా. అలాంటి చరిత్రలు పదే పదే దక్కవు. ఆ స్థితిలో జట్టుపై ఒత్తిడి లేదనుకుంటే, ఇంకో 34 పరుగులకే ఆగి పోవడం తగదని నాకు అనిపిస్తోంది, అని గేల్ వ్యాఖ్యానించారు. అయితే ముల్డర్ చరిత్రలో నిలిచాడు ఇన్నింగ్స్‌ను పూర్తి చేయకపోయినా, ముల్డర్ దక్షిణాఫ్రికా టెస్టు చరిత్రలో సరికొత్త రి కార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు హాషీమ్ ఆమ్లా పేరిట ఉన్న అత్యధిక టెస్ట్ స్కోరు (311)ను ము ల్డర్ అధిగమించాడు. ఆయన 334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లు బాదుతూ 367 పరుగు లు చేసి అజేయంగా నిలిచాడు.



# నేడు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**దేశంలో, జూలై 10** పసిడి ధరలు హెచ్చు తగ్గులకు లోనవుతున్నాయి. నిన్న పెరిగిన బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. అంతర్జాతీయంగా నెలకున్నఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా నిన్న పెరిగిన బంగారం ధరలు నేడు మళ్లీ తగ్గడంతో పసిడి ప్రియుల్లో సంతోషం కనిపిస్తోంది. అగ్రరాజ్యం అమెరికాలో ఆగస్ట్ 1 నుంచి డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు అమలులోకి రానున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే 10 ప్రాథమిక టారిఫ్‌ను



అమలు చేశారు. అయితే ఎక్కువ దేశాలకు ఈ టారిఫ్ అమలు తేదీని వాయిదా వేశారు. ట్రేడింగ్ ఎకనామిక్స్ నివేదిక ప్రకారం.. అమెరికా ఇప్పటికీ అనేక బహుళ వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసే దశలో ఉంది. కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ వార్తలతో పాటు గత వారం విడుదలైన బలమైన అమెరికా ఉద్యోగాల డేటా వలన ఫెడరల్ రిజర్వ్ త్వరలో వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను తగ్గించింది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సుంకాల ప్రభావం ఉంటుంది కాబట్టి, ఫెడ్ జూలైలో రేట్లు తగ్గించకుండా ఉండే అవకాశం ఉంది. మార్కెట్లు కూడా ఇప్పుడు సంవత్సరాంతానికి గరిష్ఠంగా రెండు తక్కువ వడ్డీ రేట్ల కోతలే ఉంటాయని భావిస్తున్నాయి. ఇక డాలర్ రేటు స్థిరంగా ఉండటంతో బంగారంపై ప్రభావం చూపింది. జూలై 10 తేదీ గురువారం బంగారం ధరలులను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర రూపాయి తగ్గింది.

# టాప్ టాలీవుడ్ హీరోలపై ఈడీ కేసు

**టాలీవుడ్‌లో, జూలై 10** భారీ బెట్టింగ్ యాప్ స్కాం కలకలం రేపుతోంది. తెలుగు సినిమా ఇండస్ట్రీని షేక్ చేసిన పెద్ద స్కాంలో ఒకటైన బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ప్రముఖ తెలుగు నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, యాంకర్లు శ్యామల, శ్రీముఖి, రీతూ చౌదరి తదితరులపై ఈడీ కేసు నమోదు చేసింది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీసుల నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తును ప్రారంభించింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ ప్రముఖులు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు ఇప్పుడు మనీలాండరింగ్ చట్టాల కింద విచారణను ఎదుర్కొననున్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో నీతూ అగర్వాల్, విష్ణు ప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరుల పేర్లు ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. పోలీసులు ఇప్పటికే 19 మంది యాప్ యజమానులపై కేసు నమోదు చేశారు.విచారణకు గురైన యాప్‌లలో జంగిల్ రమ్మీ డాట్ కామ్, ఏ23, యోలో 247, ఫెయిర్ ప్లే, జీత్ విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధని బుక్ 365, మామ 247, తెలుగు 365, ఎస్365, జై365, జెట్ ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్ర365 ఉన్నాయి. ఈ కేసు భారతీయ న్యాయసంహిత సెక్షన్లు 318(4), 112, రెడ్‌విత్ 49, తెలంగాణ గేమింగ్ యాక్ట్ 3, 3(ఎ), 4, అలాగే ఐటీ చట్టం 2000, 2008 సెక్షన్ 66డి కింద నమోదు చేశారు. ఈడీ ఇప్పటికే పలువురు ప్రముఖులకు నోటీసులు పంపించి స్టేట్‌మెంట్లు రికార్డ్ చేయడానికి సిద్ధమవుతోంది. అప్పులపాలై అనేక మంది ఆత్మహత్యలు విచారణ మరింత ముమ్మరంగా సాగే అవకాశముంది. – గతంలో నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి టీమ్స్ దీనిపై స్పష్టత ఇచ్చారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు వారు ఎప్పుడూ ప్రచారం చేయలేదని, చట్టబద్ధమైన అనుమతులు ఉన్న నైపుణ్యాధారిత గేమింగ్ యాప్‌లకు మాత్రమే ప్రచారం చేశామని స్పష్టం చేశారు.



# ఒక్క వీడియో కాల్ తో ఉద్యోగులందర్నీ పీకేసిన సీఈఓ..

**ప్రపంచవ్యాప్తంగా, జూలై 10** ఎక్కడ చూసిన లేఆఫ్స్ నడుస్తున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత మొదలైన ఉద్యోగ కోతలు మహమ్మారి పోయి 5 ఏళ్లు దాటినా ఇంకా ఉద్యోగ తొలగింపులు మాత్రం ఆగడం లేదు.ఇక ఈ మధ్య కాలంలో ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లలో తొలగింపులు చాలా ఎక్కువగానే జరుగుతున్నాయి. కొన్ని కంపెనీలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండాను అకస్మాత్తుగా ఉద్యోగులను ఇంటికి సాగనం పుతున్నాయి. మహమ్మారి తర్వాత నుంచి కంపెనీలు అన్నీ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్ళిపోయాయి. ఏడాదికేడాది పరిస్థితులు చక్క బడుతూ వచ్చినప్పటికీ ఇంకా ఆర్థిక మాం ద్యంలోనే కంపెనీలు కొట్టుమిట్టాడుతున్నాయి. దినివీ అత్యవసర సమావేశం.. ఇక ముందు ముందు దూసుకొస్తున్న ఆర్థిక మాంద్య భయాలతో దిగ్గజ కంపెనీలన్నీ కాస్ట్ కటింగ్ ప్రారంభిం చాయి. తాజాగా ఒక భారతీయ స్టార్టప్ కంపెనీ వీడియో కాల్ ద్వారా ఉద్యోగులు అందర్నీ తొలగించిన



సంఘటన షాక్‌కు గురిచేసింది. ఒక భారతీయ ఐటీ స్టార్టప్‌లో పనిచేస్తున్న ఉద్యోగి తన రెడ్డిట్ సైట్‌లో ఈ సమాచారాన్ని ప్రచురించారు. అతను పోస్ట్ చేసిన వివరాల ప్రకారం.. ఎప్పటిలాగే ఆ రోజు మాకు అకస్మాత్తుగా దినివీ అత్యవసర సమావేశం ఉందని చెప్పినప్పుడు మేము మా పని దినాన్ని ప్రారంభించాము. నాతో పాటుగా మిగతా సహోద్యోగులంతా వీడియో కాల్ ద్వారా సమావేశంలో పాల్గొన్నాము.

వార్త

జ్ఞానం లేని వ్యక్తి ఎప్పుడూ ఎదగలేడు. స్వేచ్ఛకు విద్యే బలం. మానవతే నిజమైన మతం.

- డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్

# గ్రనేడ్లతో పేల్చేసి, మరో నౌకను ముంచేసిన హూతీలు

**ఎర్రసముద్రంలో, జూలై 10** ఒ కార్గో షిప్‌పై యెమెన్‌కు చెందిన హూతీలు దాడి చేసి ముంచేశారని, ఈ దాడిలో నౌకలోని సిబ్బందిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు యూరోపియన్ నేవల్ మిషన్ తెలిపింది. ఈ ఘటనలో మరో ఆరుగురు సురక్షితంగా బయటపడ్డారని పేర్కొంది. లైబీరియన్ జెండాతో, గ్రీకు సంస్థ నిర్వహణలో ఉన్న ఎటర్నిటీ సీ అనే రవాణా నౌకలో 25 మంది సిబ్బంది ఉన్నారు. సోమవారం చిన్న చిన్న పడవల్లో వచ్చి, రాకెట్ల ద్వారా గ్రనేడ్లను ప్రయోగించడంతో నౌకకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఈ దాడిలో నౌకలోని ప్రొపెల్లర్ వ్యవస్థ ధ్వంసమైందని బ్రిటన్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఏజెన్సీ తెలిపింది. ఈ దాడులు మంగళవారం కూడా కొనసాగాయి. రాత్రి నుంచి నౌకలోని సిబ్బంది కోసం గాలిస్తున్నారు. ఎటర్నిటీ సీ నౌక ఇజ్రాయెల్ వెళుతోందని, అందుకే దానిపై దాడి చేసినట్లు ఇరాన్ మద్దతున్న హూతీలు ప్రకటించారు. సిబ్బందిలో కొందరిని తాము సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు చెప్పారు. అయితే, వారి సంఖ్య వెల్లడించలేదు. మేజిక్ సీస్‌పై హూతీలు మిసైల్స్, డ్రోన్లతో దాడి దీనికి ముందు ఆదివారం, లైబీరియన్ జెండాతో గ్రీస్ సంస్థ నిర్వహణలో నడుస్తున్న రవాణా నౌక మేజిక్ సీస్‌పై హూతీలు మిసైల్స్, డ్రోన్లతో దాడి చేశారు. అది ఆక్రమిత పాలస్తీనాలోని పోర్టుల్లోకి ప్రవేశించడంపై నిషేధం ఉన్న కంపెనీకి చెందినది" అందుకే దానిపై దాడి చేసినట్లు హూతీలు ప్రకటించారు. సాయుధులైన కొందరు వ్యక్తులు నౌకలోకి వచ్చి పేలుడు పదార్థాలు అమర్చిన తర్వాత, వరుస పేలుళ్లు జరిగి అది మునిగిపోయినట్లు మంగళవారం హూతీలు విడుదల చేసిన వీడియో ఫుటేజ్‌లో కనిపిస్తోంది. మేజిక్ సీస్ రవాణా నౌకకు చెందిన 22 మంది సిబ్బందిని పక్కనే వెళుతున్న మరో వాణిజ్య నౌక రక్షించింది. పాలస్తీనియన్లకు మద్దతుగా దాడులు 2023 నవంబర్ నుంచి హూతీలు ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో మిసైల్స్, డ్రోన్లు, చిన్న చిన్న బోట్లలో వచ్చి దాదాపు 70 కార్గో షిప్‌లపై దాడులు చేశారు. ఇజ్రాయెల్ గాజాలో హమాస్‌పై దాడుల నేపథ్యంలో తాము పాలస్తీనియన్లకు మద్దతుగా వ్యవహరిస్తున్నట్లు హూతీలు చెబుతున్నారు. అలాగే.. ఇజ్రాయెల్, అమెరికా, యూకేకు చెందిన నౌకలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్లుగా తరచూ పోరబడుతున్నారని, ఈ దేశాలు తమపై చేసిన వైమానిక దాడులకు ఇది ప్రతిస్పందనగా పేర్కొంటున్నారు. ఎటర్నిటీ సీ నౌకపై జరిగిన దాడికి అంతర్జాతీయ స్పందనలో భాగంగా, సహాయక చర్యల్లో తాము కూడా పాల్గొంటున్నట్లు ఎర్ర సముద్రంలో ఈయూకు చెందిన నేవల్ మిషన్ ఆపరేషన్ యాస్పైడ్స్ తెలిపింది. సముద్రం నుంచి ఇప్పటివరకూ ఆరుగురిని రక్షించినట్లు పేర్కొంది. ఈ ఆరుగురిలో ఐదుగురు ఫిలిప్పైన్స్ జాతీయులు కాగా, ఒకరు భారతీయుడని, మరో 19 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదని యాస్పైడ్స్ ప్రతినిధి వార్తా సంస్థ ఏఎఫ్‌పీతో చెప్పారు. వార్తా సంస్థ రాయిటర్స్ ప్రకారం.. గ్రీస్‌కు చెందిన మారిటైమ్ సెక్యూరిటీ సంస్థ దయాప్లస్ బుధవారం ఒక వీడియోను విడుదల చేసింది. ఇందులో సముద్రపు నీటిలో 24 గంటలు గడిపిన ఐదుగురిని కాపాడినట్లు ఉంది. మిగిలిన వారి ఆచూకీ తెలిసే వరకూ గాలింపు చర్యలు కొనసాగిస్తాం" అని దయాప్లస్ తెలిపింది. ఈ దాడిలో నలుగురు చనిపోయారనని మారిటైమ్ సెక్యూరిటీ సంస్థలు చెప్పినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ కూడా రిపోర్ట్ చేసింది.



# యూరప్ కోర్టు తీర్పుతో రష్యాకు బిగ్ షాక్

**యూరప్, జూలై 10** రష్యాకు యూరప్ కోర్టు షాకిచ్చింది. 11 ఏళ్ల తర్వాత తీర్పు ఇస్తూ మలేషియా విమానాన్ని రష్యానే కూల్చిందంటూ యూరప్ కోర్టు తేల్చింది. ఉక్రెయిన్ లో మలేషియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 11 ఏళ్ల క్రితం కుప్పకూలింది. 2014 జులై 17న ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్‌కు వెళ్తున్న మలేషియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777 విమానం కూలిపోయింది. ఉక్రెయిన్ వేర్పాటువాదులు విమానంపై మిసైల్స్‌తో ఎటాక్ చేశారు. రష్యానే కూల్చేసిందని.. దీంతో విమానంలో ఉన్న 283 మంది ప్రయాణికులు, 15 మంది క్రూ సిబ్బంది మృతి చెందారు. రష్యా అధినేత పుతిన్ ఆదేశాలతోనే దాడి జరిగినట్లు యూరప్ కోర్టు తేల్చింది. రష్యా మిసైల్స్‌తోనే విమానాన్ని కూల్చారంటూ ఆధారాలు ఉండటంతో కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే యూరప్ కోర్టు ఇచ్చిన ఈ తీర్పును రష్యా తోసిపుచ్చింది. ఇదిలా ఉండగా రష్యా గతేడాది అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జే2 8243 విమానాన్ని కూడా కూల్చేసింది. రష్యా ప్రతిస్పందన యూరప్ కోర్టు తీర్పును రష్యా పూర్తిగా తిరస్కరించింది. తమపై మోపిన ఆరోపణలు రాజకీయ ప్రేరణతో కూడినవని మాస్కో వర్గాలు పేర్కొన్నాయి.గతేడాది కూడా ఇలానే..? గత ఏడాది అజర్‌బైజాన్‌కు చెందిన జే28243 విమానాన్ని కూడా రష్యా కూల్చిందని ఆరోపణలు ఉన్నాయి. అంతర్జాతీయ విమానయాన భద్రతపై రష్యా చర్యలు ఆందోళనకు కారణమవుతున్నాయి. రష్యా గురించి వాస్తవాలు ఏమిటి? త్వరిత వాస్తవాలు అధికారిక పేరు: రష్యన్ ఫెడరేషన్. ప్రభుత్వ రూపం: సమాఖ్య. రాజధాని: మాస్కో. అధికారిక భాష: రష్యన్. డబ్బు: రూబుల్. రష్యా దేనికి ప్రసిద్ధి చెందింది? లియో టాల్‌స్టాయ్ మరియు ఫ్యోడర్ దోస్తోవ్స్కీ వంటి రచయితలు, ప్యోటర్ ఇలిచ్ చైకోవ్స్కీ వంటి స్వరకర్తలు మరియు రుడాల్ఫ్ నురేయేవ్ వంటి బ్యాలెట్ నృత్యకారులు వంటి ఆలోచనాపరులు మరియు కళాకారులకు రష్యా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.



# అంతరిక్షంలో రైతుగా శుభాన్షు శుక్లా..

**ఇంటర్నేషనల్, జూలై 10** స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. తాజా గా అంతరిక్షంలో శుభాన్షు రైతు అవతార మెత్తారు. మెంతి, పెసర విత్తనాలు వేసి పెంచు తున్నారు. చిన్నపాటి గాజు పాత్రల్లో వాటిని పెంచుతున్నారు. జీరో గ్రావిటీ వాతావరణం లో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనన్న దానిపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఐఎస్ఎస్‌లోని ప్రత్యేక స్టోరేజీ ఫ్రీజర్‌లో వాటిని ఉంచి అవి మొలకెత్తే విధానాన్ని ఫొటోలు తీశారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హోసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్దపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు. యాత్ర ముగించుకుని భూమికి తిరిగివచ్చాక.. ఈ మొలకల్లోని జన్యు మార్పులు, పోషక విలువలను విశ్లేషించనున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ తెలియజేసింది. వ్యవసాయ ప్రయోగాలతో పాటు శుభాన్షు శుక్లా మరిన్ని కీలక పరిశోధనలు కూడా చేస్తున్నారు. ప్రయోగాలపై ఉత్సాహం అంత రిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై శుభాన్షు ఉత్సాహం తో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సి యం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భ ంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తు న్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయం లో తాను చాలా గర్వపడుతున్నానన్నారు.



# రెండు భాగాలు కలిపి ఒకే సినిమాగా

**భారతీయ సినీ చరిత్రలో** ఒక మైలురాయిగా నిలిచిన బాహుబలి చిత్రం మరోసారి థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ అద్భుత దృశ్యకావ్యం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా, చిత్ర బృందం ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. బాహుబలి: ది బిగినింగ్ మరియు బాహుబలి: ది కన్‌క్లూజన్ అనే రెండు భాగాలను కలిపి, బాహుబలి: ది ఎపిక్ పేరుతో ఒకే చిత్రంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ ప్రత్యేకమైన సంయుక్త చిత్రాన్ని అక్టోబర్ 31న విడుదల చేయనున్నట్లు దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఈ ప్రకటనతో బాహుబలి అభిమానులు, సినీ ప్రియులు అంతులేని ఉత్సాహంలో మునిగిపోయారు. పదేళ్ల తర్వాత కూడా ఈ సినిమాకు అదే ఆదరణ లభిస్తుండటం భారతీయ సినిమా చరిత్రలో ఒక అరుదైన ఘట్టంగా చెప్పొచ్చు. రాజమౌళి, ప్రభాస్ ఆనందం ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని దర్శకుడు రాజమౌళి, కథానాయకుడు ప్రభాస్ తమ ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. దేశవ్యాప్తంగా ఒకే ప్రశ్నను రేకెత్తించి, ప్రజలను ఉర్రూతలూగించిన బాహుబలి ప్రయాణాన్ని ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. పదేళ్ల క్రితం ఒక ప్రశ్న దేశాన్ని ఏకం చేసింది. ఇప్పుడు ఆ ప్రశ్న, సమాధానం రెండూ కలిసి ఒకే గ్రాండ్ ఎపిక్‌గా వస్తున్నాయి" అంటూ ఆయన తన భావాలను వ్యక్తపరిచారు. ఈ ప్రయాణం ఎన్నో మరపురాని జ్ఞాపకాలను, అంతులేని స్ఫూర్తిని ఇచ్చిందని, పదేళ్లు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని రాజమౌళి పేర్కొన్నారు. బాహుబలి కేవలం ఒక సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా, ఒక అనుభవంగా ప్రేక్షకుల్లో నిలిచిపోయింది. ఈ రీరిలీజ్‌తో మరోసారి ఆ మ్యాజిక్‌ను థియేటర్లలో చూడబోతున్నామన్న ఆనందం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానుల కల నెరవేరింది బాహుబలి రెండు భాగాలను కలిపి ఒకేసారి చూడాలన్న అభిమానుల చిరకాల కోరిక ఈ రీరిలీజ్‌తో నెరవేరనుంది. ఈ సినిమా విడుదలై దశాబ్ద కాలం గడిచినా, దానిపై ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు.



# ట్రంప్ పై కాల్పుల ఘటనలో ఆరుగురు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ లపై వేటు

**అగ్రరాజ్యం అమెరికా, జూలై 10** అధ్యక్ష ఎన్నికల ప్రచారం సమయంలో పెన్సిల్వేనియా లోని బట్లర్ కౌంటీలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ కాల్పుల కేసులో భద్రతా వైఫల్యంపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఆరుగురు సీక్రెట్ సర్వీస్ ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. భవిష్యత్తులో వీరందరినీ కీలక విధులకు దూరంగా ఉంచుతామని కూడా స్పష్టం చేశారు. అంతేకాకుండా బట్లర్‌లో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత సీక్రెట్ సర్వీస్ దేనని కూడా చెప్పారు. ఈ ఉదంతం అమెరికా చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భద్రతా లోపాలలో ఒకటిగా నిలుస్తోంది. ట్రంప్‌పై కాల్పులు చేసిన థామస్ మాథ్యూ క్రూక్స్ ఈ దారుణ ఘటన 2024 జూలై 13న పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ట్రంప్ ఎన్నికల ర్యాలీలో చోటు చేసుకుంది. 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్ అనే సాయుధుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ట్రంప్ చెవికి గాయం అయింది. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు వెంటనే అప్రమత్తమై ట్రంప్‌ను రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. కాల్పులు జరిపిన క్రూక్స్‌ను సీక్రెట్ సర్వీస్ స్నైపర్ కాల్చి చంపారు. అయితే క్రూక్స్ జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఇది కేవలం ఒక దురదృష్టకర సంఘటన కాదని, స్పష్టమైన కార్యాచరణ వైఫల్యం అని సీక్రెట్ ర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ మాట్ క్విన్ అంగీ కరించారు.



# భారీగా లేఆఫ్ ను ప్రకటించిన మైక్రోసాఫ్ట్!

**టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్** తన కార్యకలాపాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని పెంచుతూ భారీగా లబ్ధి పొందుతోంది. మరోవైపు, ఇదే సమయంలో వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తూ విమర్శల పాలవుతోంది. ఏఐ ఉపయోగం ద్వారా ఒక్క ఏడాదిలోనే సుమారు రూ. 4,285 కోట్లు ఆదా చేసుకున్నామని ప్రకటించిన ఆ సంస్థ, అదే సమయంలో 9,100 మంది ఉద్యోగులను తొలగించడం గమనార్హం. మైక్రోసాఫ్ట్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ జడ్సన్ ఆల్తోఫ్ వెల్లడించిన వివరాల ప్రకారం, గత సంవత్సర కాలంలో కంపెనీకి ఏఐ వినియోగం ద్వారా 500 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 4,285 కోట్లు) ఆదా అయ్యాయి. ముఖ్యంగా కాల్ సెంటర్ కార్యకలాపాల్లో ఏఐని వాడటం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా, కస్టమర్లకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. అయితే, ఈ ఆదా ప్రకటన వెనుకనే 9,100 మంది ఉద్యోగుల తొలగింపు వార్త ఉంది. ఇది కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 4 శాతం. ఎక్స్‌బాక్స్, గేమింగ్ డివిజన్‌లకు చెందిన ఉద్యోగులపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎక్కువగా పడింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మైక్రోసాఫ్ట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాదిలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగాల కోత విధించడం ఇది నాలుగోసారి కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ లేఆఫ్‌ల నేపథ్యంలో, ఉద్యోగాలు కోల్పోయిన వారికి మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఇచ్చిన సలహా తీవ్ర వివాదాస్పదమైంది. ఎక్స్‌బాక్స్ గేమ్ స్టూడియోస్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మాట్ టర్న్‌బుల్, ఈ కష్టకాలంలో మానసిక బాధ నుంచి ఉపశమనం పొందేందుకు, రెజ్యూమెలు మెరుగుపరుచుకునేందుకు ఏఐ టూల్స్ వాడుకోవచ్చు" అని తన లింక్డ్‌ఇన్ పోస్టులో సూచించారు .




# గాలిలో విమానాలు ఢీ కొని యువ పైలట్లు మృతి

**కెనడా లో, జూలై 10** ఓ విషాదకర విమాన ప్రమాదంలో భారత యువ పైలట్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకర విషయం. ఈ సంఘటన కేవలం ఒక ట్రైనింగ్ ప్రమాదం మాత్రమే కాదు, దేశం మొత్తాన్ని కలచివేసిన విషాద ఘట్టంగా నిలిచింది. శ్రీహరి సుకేష్ – కలలపైలట్ మానిటోబా ప్రావిన్స్‌లో రెండు శిక్షణా విమానాలు గాల్లో ఢీకొనడంతో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మృతుడిని కేరళకు చెందిన శ్రీహరి సుకేష్ (21)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో కెనడాకు చెందిన సవన్నా మే రాయ్స్ (20) అనే మరో యువ పైలట్ కూడా మరణించాడు. ప్రమాదం వివరాలు ఈ ప్రమాదం మానిటోబాలోని హార్వ్స్ ఎయిర్ పైలట్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నారు. స్టెయిన్‌బాచ్ పట్టణం వద్ద శిక్షణలో భాగంగా చిన్న విమానాల్లో టేకాఫ్, ల్యాండింగ్‌లను ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకే రన్‌వేపై ఒకేసారి ల్యాండ్ అయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో సుమారు 400 మీటర్ల ఎత్తులో వారి విమానాలు ఒకదానికొకటి ఢీకొన్నాయని ట్రైనింగ్ స్కూల్ అధ్యక్షుడు ఆడమ్ పెన్నర్ పేర్కొన్నారు. రెండు విమానాల్లోనూ రేడియో వ్యవస్థ ఉన్నప్పటికీ, ఒకరికొకరు అత్యంత సమీపానికి వచ్చిన విషయాన్ని పైలట్లు గుర్తించకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. సుకేష్ వద్ద ఇప్పటికే ప్రైవేటు పైలట్ లైసెన్స్ ఉండగా, కమర్షియల్ పైలట్‌గా మారేందుకు శిక్షణ తీసుకుంటున్నాడు. భారత దౌత్య స్పందన కెనడా టొరంటోలోని భారత కాన్సులేట్ ఈ ఘటనపై స్పందిస్తూ, సుకేష్ మృతిని ధృవీకరించిన అధికారులు, అతని కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. స్థానిక పోలీసులు, పైలట్ స్కూల్ నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. హార్వ్స్ ఎయిర్ స్కూల్ ఎంతోకాలంగా పైలట్ శిక్షణ ఇస్తుండగా, ఏటా వివిధ దేశాల నుంచి వందల మంది విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతుంటారు.

పైలట్ కావడానికి అర్హతలు? వాణిజ్య పైలట్‌గా ప్రయాణించడానికి, మీకు ప్రారంభంలో స్తంభింపచేసిన ఎయిర్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ పైలట్ లైసెన్స్ మరియు క్లాస్ 1 మెడికల్ సర్టిఫికేట్ అవసరం.



# కొత్తపల్లిలో ఒకప్పుడు ట్రైలర్ విడుదల




**కేరాఫ్ కంచరపాలెం,** ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రవీణ పరుచూరి ఇప్పుడు దర్శకురాలిగా తన కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆమె దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం కొత్తపల్లిలో ఒకప్పుడు. ఈ చిత్రానికి దగ్గుబాటి రానా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి మరియు ప్రవీణ పరుచూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా, సినిమా బృందం తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ చూస్తుంటే, ఈ చిత్రం కామెడీ మరియు థ్రిల్లర్ అంశాలతో కూడిన రూరల్ థ్రిల్లర్‌గా ఉండబోతుందని స్పష్టమవుతోంది. ప్రవీణ పరుచూరి తన నిర్మాణ అనుభవంతో దర్శకురాలిగా ఎంతవరకు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందో వేచి చూడాలి. చిత్ర బృందం, విడుదల వివరాలు కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా ద్వారా మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలు వెండితెరకు పరిచయం అవుతున్నారు. వీరితో పాటు రవీంద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం గ్రామీణ వాతావరణం, హాస్యం, థ్రిల్లర్ అంశాల కలయికతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. ట్రైలర్‌లో చూపిన దృశ్యాలు, సంభాషణలు సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. గోపాలకృష్ణ పరుచూరి మరియు ప్రవీణ పరుచూరిల నిర్మాణంలో, దగ్గుబాటి రానా సమర్పణలో వస్తున్న ఈ చిత్రం, కొత్తదనాన్ని కోరుకునే ప్రేక్షకులకు మంచి అనుభూతిని అందిస్తుందని భావిస్తున్నారు.జూలై 18న విడుదల కానున్న ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. ప్రవీణ పరుచూరి దర్శకత్వ ప్రతిభ, నూతన నటీనటుల పరిచయం ఈ సినిమాకు ప్లస్ పాయింట్‌గా నిలిచే అవకాశం ఉంది. ట్రైలర్ విశేషాలు, సినిమా నేపథ్యం కొత్తపల్లిలో ఒకప్పుడు ట్రైలర్ గ్రామీణ నేపథ్యాన్ని, అక్కడి ప్రజల జీవనశైలిని చాలా సహజంగా చూపింది. ప్రారంభంలో కామెడీ సన్నివేశాలతో సాగి, క్రమంగా థ్రిల్లింగ్ అంశాలను జోడించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఊహించని మలుపులు, ఉత్కంఠ రేపే సన్నివేశాలు ఈ సినిమా ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఒకవైపు హాస్యం, మరోవైపు మిస్టరీని మిళితం చేసి ప్రవీణ పరుచూరి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. నూతన నటీనటులైన మనోజ్ చంద్ర, మోనికటి, ఉషా బోనెలు వారి పాత్రల్లో ఒదిగిపోయినట్లు కనిపించారు. రవీంద్ర విజయ్, బెనర్జీ వంటి సీనియర్ నటుల ఉనికి సినిమాకు బలం చేకూర్చింది.

# మూడో టెస్ట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్

**ఐదు టెస్ట్‌ల** సచిన్‌అండర్సన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ మైదానంలో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌కు ఉత్కంఠ భరితంగా శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు ఇరు జట్లు తలో విజయాన్ని సాధించి 11తో సమంగా నిలవడంతో, ఈ మూడో టెస్ట్ కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో, ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నారు. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు.మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. సాధారణంగా ఈ పిచ్ తొలి గంట బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతోంది. ఈ మ్యాచ్ కోసం మేం అన్ని విధాల సిద్ధమయ్యాం. ఈ సిరీస్ హోరాహోరీగా సాగుతోంది. మేమంతా ఫిట్‌గా ఉన్నాం. గత మ్యాచ్ తర్వాత చాలా తక్కువ సమయం మాత్రమే లభించింది. అయినా మేం చాలా ఫ్రెష్‌గా ఉన్నాం. లార్డ్స్ లో ఆడటం అందరికీ ఇష్టం. ఈ మ్యాచ్‌ను ఆస్వాదించాలి. తుది జట్టులో ఒకే ఒక మార్పు చేశాం. జోష్ టంగ్ స్థానంలో జోఫ్రా ఆర్చర్ తుది జట్టులోకి వచ్చాడు.అని బెన్ స్టోక్స్ తెలిపాడు. నేను ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాడిని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ, టాస్ గెలిస్తే తాము ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని అన్నాడు. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ గిల్ టాస్ ఓడిపోయాడు. వాస్తవానికి ఈ ఉదయం నేను కాస్త గందరగోళానికి గురయ్యాను. టాస్ గెలిస్తే ఏం తీసుకోవాలో అర్థం కాలేదు. అయితే నేను ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాడిని. తొలి సెషన్‌లో పిచ్ నుంచి బౌలర్లకు సహకారం ఉంటుంది. గత మ్యాచ్‌లో అందరూ రాణించారు. బౌలర్లు రెట్టించిన మ్యాచ్‌లో అందరూ రాణించారు. బౌలర్లు రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఎడ్జ్ బాస్టన్ వికెట్‌పై 20 వికెట్లు తీయడం సులువైన పనికాదు. మేం ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగుతున్నాం. తుది జట్టు తుది జట్లు: భారత్ : యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ఇంగ్లండ్ : జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జేమీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్.



# షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం విజ్ఞప్తి

**భారత్‌లో, జూలై 10** ఆశ్రయం పొందుతున్న తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను వెంటనే బంగ్లాదేశ్‌కు అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం మరోసారి భారత్‌ను కోరింది. ఈ విషయంలో భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించి సముచిత నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ కార్యాలయం ఈ మేరకు సామాజిక మాధ్యమం ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. షేక్ హసీనాను అప్పగించాలని మేం పదేపదే అభ్యర్థిస్తున్నప్పటికీ, భారత్ నుంచి స్పందన కరవైంది. ఈ అంశాన్ని మరింత జాప్యం చేయడం సముచితం కాదు" అని యూనస్ ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ వంటి ప్రజాస్వామ్య దేశం ఆశ్రయం కల్పించడం సబబు కాదని హితవు పలికింది. చట్టం ముందు ఎంతటి శక్తిమంతులైనా సమానులేనని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అభ్యర్థన రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలలో మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ ప్రభుత్వం షేక్ హసీనాను తమ దేశానికి అప్పగించాలనే విషయంలో చాలా పట్టుదలతో ఉంది. హసీనాపై ఆరోపణలు, బంగ్లాదేశ్ వాదన పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వారిని ప్రాంతీయ బంధాలు లేదా రాజకీయ నేపథ్యం కాపాడలేవని బంగ్లాదేశ్ ప్రభుత్వం తేల్చి చెప్పింది. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత వంటి ఉమ్మడి విలువల పట్ల భారత్ గౌరవం ప్రదర్శించాలని యూనస్ ఆ ప్రకటనలో కోరారు. గత సంవత్సరం విద్యార్థుల ఆందోళనల కారణంగా అధికారం కోల్పోయిన షేక్ హసీనా, ఆగస్టు 5 నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సందర్భంగా ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులు, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగాయి. ఈ అల్లర్లలో దాదాపు 1400 మంది మరణించారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. అనంతరం బంగ్లాదేశ్‌లో అధికారంలోకి వచ్చిన యూనస్ ప్రభుత్వం, హసీనాపై హత్యతో సహా పలు కేసులు నమోదు చేసింది. ఇదివరకే ఒక కోర్టు ధిక్కరణ కేసులో అక్కడి అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బంగ్లాదేశ్ తమ దేశంలో జరిగిన హింసకు బాధ్యులైన వారికి న్యాయం జరగాలని కోరుతోంది. భారత్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. దౌత్యపరమైన చిక్కులు షేక్ హసీనాను అప్పగించాలన్న బంగ్లాదేశ్ డిమాండ్ భారత్‌కు దౌత్యపరంగా చిక్కులు తెచ్చిపెడుతోంది.

